
కాపాడయ్యా..


యువత ఉత్సాహం..


భక్తులు, మత్స్యకారులు ఘర్షణ పడుతున్న దృశ్యం


చిన్ని గణపయ్య

కోలాహలంగా నిమజ్జనం

- జనసంద్రంగా మారిన కొత్తపట్నం బీచ్
- 329 విగ్రహాలు నిమజ్జనం
- 120 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్న పోలీసులు
- సుమారు 35 వేలు మంది భక్తుల రాక

కొత్తపట్నం: బీచ్‌లో వినాయక నిమజ్జనాలు కోలాహలంగా జరిగాయి. ఆ ప్రాంతమంతా జన సంద్రంగా మారింది. ఆదివారం సెలవు దినంతో పాటు తొమ్మిదో రోజు కావడంతో మెయిన్ బజార్లు కూడా భక్తులతో కిటకిటలాడింది. తీరంలో వినాయకుడుకు పూజలు చేసి నిమజ్జనం చేశారు. ఈతముక్కల, మడనూరు బీచ్ ప్రాంతంలో సూరారెడ్డిపాలెం నుంచి వచ్చి వినాక నిమజ్జనాలు నిర్వహించారు. కొత్తపట్నం బీచ్‌లో వినాయక విగ్రహాలు 238, ఈతముక్కల బీచ్‌లో 29, మడనూరు బీచ్‌లో 62 విగ్రహాలు నిమజ్జనం చేశారు. ఒంగోలు నుంచి కొత్తపట్నం వరకు వినాయక విగ్రహాలు బారులు తీరాయి. అటువైపు సూరారెడ్డి పాలెం నుంచి ఈతముక్కల, మడనూరు బీచ్ వరకు వినాయ విగ్రహాలు కూడా బారులు తీరాయి. మధ్యాహ్నం 3 గంటలకు మూడు బీచ్‌లో 80 విగ్రహాలు వినాయక విగ్రహాలు నిమజ్జనం చేయగా 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు విగ్రహాలు వచ్చాయి. 4 గంటల సమయానికి ఒక్క సారిగా విగ్రహాలు ఎక్కువగా రావడంలో తీరం కిలో మీటరు దూరం మేర కిటకిటలాంది. 120 మంది పోలీసు సిబ్బందితో ఎటువంటి అవాంఛన సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. కొత్తపట్నం పల్లెపాలెంలో ముందుగా రాములవారి ఆలయ ప్రాంగణంలో వినాయక విగ్రహం వెంబడి వచ్చిన ఆటోలు, లారీలు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలకు పార్కింగ్ ఇచ్చారు. అక్కడ నుంచి కిలోమీటరు దూరంలో ఉన్న బీచ్‌కు నడుచుకుంటూ వెళ్లారు. నడుచుకుంటూ వెళ్లడానికి కొంత మంది మత్స్యకారుల సహాయంతో వినాయక విగ్రహాలను ట్రాక్టర్ నుంచి కింది దింపారు. తీరం వెంబడి విగ్రహాలను ఉంచి పూజలు చేసి అనంతరం సముద్రంలో నిమజ్జం చేశారు. విగ్రహాలను దించిన వాహనాలను బృందావన్ రిసార్ట్ పక్కనే ఉన్న రోడ్డుకు తరలించారు. అలల ఉధృతంగా ఉండంతో పోలీసులు అలలు మధ్యలో ఉండి లోనికి పోకుండా అదుపు చేశారు. ఏఎస్పీ కె.నాగేశ్వరావు వినాయక నిజ్జనాలకు దగ్గరకు వచ్చి భక్తులతో మాట్లాడారు. సీఐ మేడా శ్రీనివాసరావు, ఎస్సై సుధాకర్ బాబు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మోబైల్ వాహనంలో పర్యేక్షించారు. 120 మంది పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ముందుగా అలలు మధ్య ఇసుక బస్తాలు వేసి హెచ్చరిక జెండాలు ఏర్పాటు చేశారు.


బై.. బై గణేశా..

హెచ్చరిక జెండాలు దగ్గర మెరైన్ పోలీసులు, మత్స్యకారులు బందోబస్తు నిర్వహించారు. ఎటువంటి ప్రాణ హాని జరగకుండా ఎప్పటికప్పుడు సమచారాన్ని చేరవేస్తూ, అలలు మధ్య దగ్గర భక్తులు లోనికి వెళ్లనివ్వకుండా చర్యలు తీసుకున్నారు. అలలు మధ్య మెరైన్ పోలీసులు లైఫ్‌జాగెట్స్ ధరించి కంట్రోలు చేశారు. రాములవారి ఆలయం దగ్గర ట్రాఫిక్ జామ్ అయితే వెంటనే ఎస్సై సుధాకర్‌బాబు సందర్శించి నియంత్రించారు. ఏఎస్పీ కె.నాగేశ్వరావు సందర్శించి పర్యేక్షించారు. ఒంగోలు రెండో సీఐ మేడా శ్రీనివాసరావు, మెరైన్ ఎస్సై పి.సుబ్బారావు తీరంలో పర్యేక్షించారు. కార్యక్రమంలో ఎస్సైలు 5గురు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ హోంగార్డులు 98 మంది మెరైన్ సిబ్బంది 12, స్పెషల్ పార్టీ 10, ఈతగాళ్లు మత్స్యకారులు 10 మంది కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జనంలో ప్రథమ చికిత్స

ఈ నెల 7 నుంచి జరుగుతున్న వినాయక విగ్రహాల నిమజ్జనంలో కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు అందుబాటులో వైద్యం అందించారు. భక్తులకు ప్రథమ చికిత్స అందించారు. రాత్రి 9 గంటల వరకు భక్తులు వెళ్లేంత వరకు భక్తులకు ఆరోగ్య సంబంధించిన చికిత్సను అందజేశారు. ఎంఎల్‌హెచ్‌పీ (సీహెచ్‌వో) కిరణ్ భార్గవి, ఏఎన్ఎం రత్న కుమారి, ఆశ వర్కర్లు వైద్య సేవలు అందించారు.

ఒంగోలు మెట్రో: గణపతి నవ రాత్రులు ఉదయం సాయంత్రం భక్తిశ్రద్ధలతో పూజలు అందుకని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మహిళలు కోలాట నృత్య ప్రదర్శనతో నగరంలో ఊరేగింపుగా నిమజ్జనానికి గణనాథుడు బయలుదేరడు. స్థానిక కమ్మ పాలెం, మంగమూరు రోడ్డు మిలిటరీ కాలనీ , లాయర్ పేట, గొడుగుపాలెం, గానుగుపాలెం, బండ్లమిట్ట, రాజా పానగల్ రోడ్డు, నగరంలోని ప్రధాన కూడలి నుంచి గణేష్ భక్త బృంద నిర్వాహకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణనాథుని నిమజ్జనానికి వీడ్కోలు పలికారు.


స్వామీ శరణు


వినాయక నిమజ్జనంలో గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేస్తున్న ఏఎన్ఎం రత్నకుమారి


బుజ్జి గణపయ్య



నగర ఊరేగింపు ఉత్సవ మహోత్సవంలో వరసిద్ధి వినాయకుడు

వినాయక నిమజ్జనంలో ఘర్షణ.. అదుపు చేసిన పోలీసులు

నిమజ్జనంలో కొద్దిపాటి ఘర్షణ చోటు చేసుకుంది. నిమజ్జనం చేయటానికి ఒంగోలు నగరం నుంచి కొత్తపట్నం బీచ్‌కు తరలి వచ్చారు. అయితే భారీ విగ్రహాలు వచ్చినప్పుడు వినాయక విగ్రహాలతో వచ్చే భక్తులు నిమజ్జనం చేయడానికి అంటే మోసు కెళ్లడానికి వారికి చేతకాదు. ఆ గ్రామంలో ఉన్న మత్స్యకారులకు ఎంతో కొంత నగదు ఇచ్చి నిమజ్జనం చేయిస్తారు. అయితే నిర్మల్ నగర్‌కు చెందిన భారీ విగ్రం నిమజ్జనం చేయటానికి మత్స్యకారులు రూ.7 వేలకు ఒప్పుకున్నారు. తీసికెళ్లి నిమజ్జనం చేసిన తరువాత డబ్బులు ఇవ్వమంటే రూ.500 తక్కువగా ఇవ్వడంతో ఇద్దరి మధ్య వివాదం చోటు చేసుకుంది. కొద్దిపాటి ఘర్షణ నెలకొంది. అది తారా స్థాయికి చేరుకుని కొట్టకునే స్థితికి వచ్చింది. ఇంతలో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. మొత్తం మీద వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగాయి.

క్లుప్తంగా

రూ. 65 వేలకు లడ్డూ ప్రసాదం వేలం

చీమకుర్తి (మద్దిపాడు): మండల కేంద్రం చీమకుర్తిలోని గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని చేతిలో లడ్డూ 65 వేల రూపాయలు పలికింది. అందిన సమాచారం ప్రకారం.. చీమకుర్తికి చెందిన సూది శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులు గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక స్వామి చేతిలో లడ్డూను సూది శ్రీనివాసరావు అతని సోదరుల కలిసి 65 రూపాయలకు పాడుకున్నారు. ఈక్రమంలో కమిటీ సభ్యులు వారి ఇంటి వద్దకు ప్రసాదం చేర్చారు.

గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

మద్దిపాడు: వినాయకుని నిమజ్జనాల సందర్భంగా ఎవరైనా మద్యం సేవించి విగ్రహాల వద్ద గొడవ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివ రామయ్య హెచ్చరించారు. ప్రతి గ్రామంలో వినాయక నిమజ్జనాల సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈక్రమంలో ఇప్పటి వరకూ 12 బైయిండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. విగ్రహాల వద్ద ఎవరైనా మద్యం సేవించి గొడవ చేస్తుంటే కమిటీ సభ్యులు అటువంటి వారిని పంపి వేయాలన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మల్లవరం రిజర్వాయర్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అదే క్రమంలో రిజర్వాయర్ వద్ద బొట్లు కాల్చడం నిషేధించామని తెలిపారు.

బీఎస్సీ, బీసీఏ విద్యార్థులకు శుభవార్త

ఒంగోలు: బీఎస్సీ కంప్యూటర్స్, బీసీఏ పూర్తిచేసిన విద్యార్థులు స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా కాలేజీలో ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో చేరే అవకాశం ఉందని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ పీజీసెట్ రెండో విడత వెబ్ ఆధారిత నమోదు, కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల 17 నుంచి ప్రారంభం అవుతుందన్నారు. వెబ్ ఆప్షన్స్ ఈనెల 23 నుంచి 25వరకు, మార్పులు ఈనెల 26న, సీట్ల కేటాయింపు ఈనెల 28న, కాలేజీలో రిపోర్టింగ్ చేయడానికి ఈనెల 30వ లోపు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపకార వేతనం పొందే విద్యార్థులకు 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్, రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత హాస్టల్ సౌకర్యం కాలేజీ ప్రాంగణంలోనే ఉన్నాయన్నారు. తమ కళాశాల స్వయం ప్రతిపత్తి కలిగి ఉందని, 100 శాతం నైపుణ్యాభివృద్ధి శిక్షణను పొందే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ కాలేజీలో హెల్ప్‌లైన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పోలీసు ప్రజా సమస్యల వేదిక రద్దు

ఒంగోలు టౌన్: మిలాదున్ నబీ పండుగ సందర్భంగా సోమవారం పోలీసు కార్యాలయంలో ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల వేదికను తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించాలని, దూరప్రాంతాల నుంచి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయానికి రావద్దని సూచించారు.

నిమజ్జనాల్లో అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు టౌన్: గణేష్ నిమజ్జనాల్లో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావారణంలో జరుపుకోవాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన పోలీసు గణనాథుడు విగ్రహానికి ఆదివారం కొబ్బరికాయ కొట్టిన ఎస్పీ నిమజ్జన ఊరేగింపును ప్రారంభించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, చిన్నారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారీ ఊరేగింపుతో వినాయకుడిని కొత్తపట్నం బీచ్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో గణేష్ శోభాయాత్రల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. శోభాయాత్రల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా అన్నీ పోలీసు స్టేషన్ల పరిధిలో ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. విగ్రహాల ఊరేగింపులను పోలీసులు పర్యవేక్షిస్తున్నారని, ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ఏర్పాట్లు చేశామని చెప్పారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే , చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే సమీపంలోని పోలీసుస్టేషన్లో కూర్చొని మాట్లాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, రమేస్ కృష్ణణ్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


నిమజ్జన యాత్రను ప్రారంభిస్తున్న ఎస్పీ ఏఆర్ దామోదర్

ఉత్సాహంగా ఉపాధ్యాయుల పోటీలు

ఒంగోలు: యుటీఎఫ్ జిల్లా స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ఆదివారం స్థానిక డీఆర్ఆర్ఎం పాఠశాలలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. యూటీఎఫ్ ఏర్పడి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మండలస్థాయిలో గెలుపొందిన ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఆటల పోటీలకు హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు పోటీలను ప్రారంభించారు. తొలుత క్రికెట్ టోర్నమెంట్ హెచ్ఎంపాడు- పొదిలి జట్ల మధ్య ఉత్కంఠ భరితంగా జరిగింది. మొత్తం 12 క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్‌లో 8 జట్లు పాల్గొని టంగుటూరు జట్టు ఫైనల్ అర్హత సాధించింది. టెన్నికాయిట్ మహిళల విభాగానికి సంబంధించి నాలుగు జట్లు పాల్గొనగా కనిగిరి జట్టు ఫైనల్‌గా అర్హత సాధించింది. షటిల్ టోర్నమెంట్‌కి 20 జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో యూటీఎఫ్ క్రీడల కన్వీనర్ అబ్దుల్ హై, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్ రవి, సహాధ్యక్షురాలు ఉమామహేశ్వరి, కోశాధికారి చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, జేవీవీ రాష్ట్ర నాయకులు కె.సుబ్రహ్మణ్యాచారి, మండల శాఖ అధ్యక్షులు, యూటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు వీరాంజనేయులు

వాకర్స్‌కు వైద్య పరీక్షలు

ఒంగోలు టౌన్: రంగరాయుడు చెరువుపై ఉదయం పూట తిరిగే వాకర్స్‌కు ఆదివారం ఉదయం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. నగరంలోని ఎస్ఆర్ హాస్పిటల్స్ ఎండీ శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ తరుణ్ కృష్ణ సాయి సాధారణ వైద్య పరీక్షలతోపాటు ఊపిరి తిత్తుల పనితీరును తెలుసుకునే పీఎఫ్‌టీ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం, చలికాలంలో అనేకమంది ఊపిరితిత్తుల సమస్యలతో బాధ పడుతుంటారని, అలాంటివారు ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుడి సలహాలు, సూచనలను పాటించడం మంచిదని చెప్పారు. శిబిరంలో 145 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 40 మందికి సీఓపీడీ, 90 పోస్ట్ కోవిడ్ లక్షణాలున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ సిబ్బంది భార్గవ్ రాం, అనూషా, మీరావలి, మెడికల్ రిప్రజెంటేటివ్ జిందావలి పాల్గొన్నారు.


రంగరాయుడు చెరువుపై వాకర్స్‌కు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు తేజ కృష్ణసాయి

ముగిసిన జూనియర్ చాంబర్ వారోత్సవాలు

ఒంగోలు: జూనియర్ చాంబర్ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం స్థానిక కాపు కల్యాణమండపంలో జూనియర్ చాంబర్ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతులు గాంచిన వారిని గుర్తించి అవార్డులు ప్రదానం చేయడం శ్లాఘించదగ్గ విషయంగా పేర్కొన్నారు. కమలపత్ర అవార్డు హర్షిణి విద్యాసంస్థల డీన్ దాది ఆంజనేయులుకు, అవుట్ స్టాండింగ్ యంగ్ పర్సన్ అవార్డు.. చిన్న వయసులో కలెక్టర్‌గా ఎంపికైన అనంతపురం ట్రైనింగ్ కలెక్టర్ బి. వినూత్న, 24 సంవత్సరాల వయసులోనే జడ్జిగా కొనసాగుతున్న చివుకుల భరత్ కమల్‌కు అందించారు. తదుపరి టో బీప్ అవార్డు ఎయిమ్స్ వైద్య సంస్థల చైర్మన్ బొమ్మల రామలింగేశ్వర రావుకు ఇచ్చారు. 13 సంవత్సరాల వయసులో యోగా.. డాన్స్‌ని కలిపి అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్న జాతీయ స్థాయి యోగా చాంపియన్ చిన్నారి వల్లెపు ధనుశ్రీకి సూపర్ కిడ్ అవార్డును మంత్రి చేతులమీదుగా ప్రదానం చేశారు. విశిష్ట అతిథులుగా జాతీయ పూర్వ అధ్యక్షుడు సెనేటర్ డాక్టర్ టి.రవి, రెడ్ క్రాస్ చైర్మన్ పి. ప్రకాష్ బాబు ,జాతీయ పూర్వాధ్యక్షులు శేఖర్ బాబు జూనియర్ చాంబర్ సీనియర్ మెంబర్స్ క్లబ్ చైర్మన్ నందకుమార్, శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ డి. రమణారెడ్డి, ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, జూనియర్ చాంబర్ నాయకులు బొమ్మల శ్రీనివాస్, వీవీ రమణ, కసిబిసి నాగేశ్వరరావు ఈ వారం రోజుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జూనియర్ చాంబర్ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు కె. వరుణ్ కుమార్, బి. శ్రీకాంత్, నరేంద్ర, జూనియర్ చాంబర్ వారోత్సవాల చైర్మన్ శబరిపి నాయర్ , కార్యదర్శి సాత్విక్ రాజ్, కో చైర్మన్లు కె. శివ కోటిరెడ్డి, గంధవళ్ళ బాలకృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయ స్వామి

ఒంగోలు మండల రెవెన్యూ కమిటీ ఎన్నిక

ఒంగోలు సెంట్రల్: ఒంగోలు మండల రెవెన్యూ మండల కమిటీ ఎన్నిక ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. రెవెన్యూ భవన్‌లో సంఘ జిల్లా అధ్యక్షుడు యాదల ఎలీషా ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సహాయకుల కమిటి ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా డెర బాబు రావు , ప్రధాన కార్యదర్శిగా బాల కోటేశ్వర రావు, సహా అధ్యక్షుడిగా ఎ. వెంకటరావు, ట్రెజరర్‌గ సుజాతలను ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా గరికపాటి బ్రహ్మయ్య పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు యాదవుల ఎలీషాను, నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.

గోవింద నామస్మరణతో శ్రీగిరి ప్రదక్షిణ

ఒంగోలు మెట్రో: సనాతన సంప్రదాయాలు పాటిస్తూ, హిందూ ధార్మిక గ్రంథాలను, భగవద్గీత, భగవంతుని శ్లోకాలు, మన ఇతిహాసాలను చిన్ననాటి నుండే తెలుసుకోవాలని ఎదుగుతారని శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ గౌరవాధ్యక్షులు చలువాది బదరీ నారాయణ తెలిపారు. శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివా ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉల్లాసంగా ఇంజనీర్స్ డే

ఒంగోలు సెంట్రల్: ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంజనీర్స్ డే నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పట్టణంలో ప్రముఖ ఇంజనీర్ కంబోతు కోటేశ్వర రావును సన్మానించారు. క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్, క్లబ్ పూర్వ అధ్యక్షుడు తమన ఆంజనేయులు, తాత అశోక్ కుమార్, క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈదర వెంకటేష్, గ్రంధి పార్థసారథి పాల్గొన్నారు.

గిద్దలూరులో చోరీ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని విశ్వభారతి స్కూల్ సమీపంలోని ఇంట్లో శనివారం రాత్రి చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే.. విశ్వభారతి స్కూల్ సమీపంలో సిద్ధారెడ్డి హరిప్రియ అనే మహిళ భర్త చనిపోవడంతో పిల్లలు హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఈ క్రమంలో హరిప్రియ ఇంటికి తాళాలు లేక బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో దుండగులు ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగులగొట్టి అందులోని కమ్మలు, ఉంగరం, వెండి ఆభరణాలతో పాటురూ.25 వేల నగదు మొత్తం రూ.2 లక్షల విలువైన సామాన్లు అపహరించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం ఉదయం క్లూస్ టీం వచ్చి దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

కంభం: రైలుకింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం రాత్రి జరిగింది. మార్కాపురం రైల్వే ఏఎస్సై వెంకట్రావు తెలిపిన వివరాల మేరకు..సుమారు 35–40 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి మృతదేహం కంభం చెరువుకట్ట సమీపంలో కంభం– జేబీకేపురం రైల్వేస్టేషన్ మధ్యలో పట్టాలపై పడి ఉంది. మృతదేహం ముక్కలై చెల్లాచెదురుగా పడి ఉంది. మృతుడి ఆచూకీ తెలియలేదని, ఎవరైనా తెలిస్తే 7780171069 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

సింగ్‌నగర్ వరద బాధితులకు సాయం

ఒంగోలు టౌన్: విజయవాడలోని సింగ్ నగర్ వరద బాధితులకు పేర్నమిట్ట గ్రేస్ గాస్పెల్ ఫెలోషిప్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర వస్తువులను సంఘకాపరి పాటిబండ్ల డానియల్ పంపిణీ చేశారు. వంద మంది బాధితులకు బియ్యం, కందిపప్పు, నూనె తదితర నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల నుంచి నీటిలో నానుతూ ఇప్పటికీ కోలుకోలేని స్థితిలో ఉన్న ప్రజలకు సాయం అందించడం సంతృప్తిగా ఉందని చెప్పారు. సంగీత దర్శకులు వెస్లీ మాట్లాడుతూ వరదలో మునిగిన తమ ప్రాంత ప్రజలు ఇంకా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గాయకుడు నూకతోటి శరత్ బాబు, మురళి, రాఘవ, తెల్ల సునీల్, బాబురావు, జయరావు, జాన్ మార్క్, చింటూ పాల్గొన్నారు.


విజయవాడ సింగ్ నగర్ వాసులకు నిత్యావసరాలను అందజేస్తున్న నిర్వాహకులు